11-01-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

"మధురమైన పిల్లలూ - పిల్లలైన మిమ్ములను విశ్వాధిపతులుగా చేసేందుకు అత్యంత ప్రియమైన శివబాబా వచ్చారు. మీరు వారి శ్రీమతానుసారము నడుచుకోండి"

ప్రశ్న :- మనుష్యులు పరమాత్ముని గురించి పరస్పర విరుద్ధమైన ఏ రెండు మాటలు చెప్తారు?

జవాబు :- ఒకవైపు పరమాత్మ అఖండ జ్యోతి స్వరూపమని అంటారు, మరోవైపు వారు నామ-రూపాలకు అతీతమైనవారని అంటారు. ఇవి పరస్పర భిన్నమైన అభిప్రాయాలు. యదార్థమైన రూపము తెలియనందునే పతితులుగా అవుతూ ఉంటారు. తండ్రి ఎప్పుడైతే వస్తారో అప్పుడు తన సత్యమైన పరిచయాన్ని ఇస్తారు.

పాట :- మరణించినా నీ ఒడిలోనే / నీ దారిలోనే .... (మర్‌నా తేరీ గలీ మే .....)

ఓంశాంతి. పిల్లలు పాట విన్నారు. ఎవరైనా మరణించినప్పుడు మరో తండ్రి వద్ద జన్మిస్తారు. తండ్రి వద్ద జన్మిస్తారని చెప్తారు కాని తల్లి పేరు తీసుకోరు. తండ్రినే అభినందిస్తారు. మనము ఆత్మలమని పిల్లలైన మీకిప్పుడు తెలుసు. అది శరీర సంబంధమైన విషయము. ఒక శరీరాన్ని వదిలి మరో తండ్రి వద్దకు వెళ్తారు. మీరు 84 జన్మలలో 84 సాకార తండ్రులను పొందారు. వాస్తవానికి మీరంతా నిరాకార తండ్రి పిల్లలు. మీరు ఆత్మలు, పరమపిత పరమాత్ముని పిల్లలు. నిర్వాణధామము లేక శాంతిధామంలో నివసించేవారు. వాస్తవానికి మీరు అక్కడ నివసించేవారు. తండ్రి కూడా అక్కడే ఉంటారు. ఇక్కడకు వచ్చి మీరు లౌకిక తండ్రికి పిల్లలుగా అవ్వగానే ఆ తండ్రిని మర్చిపోతారు. సత్యయుగంలో కూడా మీరు సుఖంగా ఉంటారు కనుక ఆ పారలౌకిక తండ్రిని మర్చిపోతారు. సుఖములో ఆ తండ్రిని ఎవరూ స్మరించరు. దు:ఖములో స్మరిస్తారు. స్మృతి కూడా ఆత్మయే చేస్తుంది. లౌకిక తండ్రిని స్మరించినప్పుడు బుద్ధి గమనము శరీరము వైపుకు వెళ్తుంది. ఈ బాబా(బ్రహ్మ) వారిని (శివబాబాను) స్మృతి చేస్తే ఓ బాబా! అని అంటారు. నిజానికి ఇరువురూ తండ్రులే. బాబా అనునది సరైన పదము. వారూ తండ్రే, వీరూ తండ్రే. ఆత్మ ఆ ఆత్మిక తండ్రిని స్మృతి చేసినప్పుడు బుద్ధి అక్కడకు వెళ్తుంది. ఈ విషయాన్ని తండ్రి కూర్చొని పిల్లలకు అర్థం చేయిస్తున్నారు. ఇప్పుడు బాబా వచ్చి మనలను తనవారిగా చేసుకున్నారని మీకు తెలుసు. తండ్రి అంటున్నారు - మొట్టమొదట నేను మిమ్ములను స్వర్గములోకి పంపించాను. మీరు చాలా చాలా ధనవంతులుగా ఉండేవారు తర్వాత మళ్లీ మీరు 84 జన్మలు తీసుకొని డ్రామా ప్లాను అనుసారము ఇప్పుడు మీరు దు:ఖితులుగా అయ్యారు. ఇప్పుడు డ్రామానుసారముపాత ప్రపంచముసమాప్తమవ్వనున్నది.

మీ ఆత్మ మరియు శరీరమనే వస్త్రము రెండూ సతోప్రధానంగా ఉండేవి, తర్వాతబంగారు యుగము నుండి ఆత్మ వెండి యుగములోకి రాగానే శరీరము కూడా వెండి యుగము లోకి వచ్చింది, తర్వాత రాగి యుగములోకి వచ్చింది. ఇప్పుడు ఆత్మ పూర్తిగా పతితమైనందున శరీరము కూడా పతితంగా ఉంది. 14 క్యారెట్ల బంగారును ఎవ్వరూ ఇష్టపడరు, అది నల్లగా అయిపోతుంది. మీరు కూడా ఇప్పుడు నల్లగా, ఇనుప యుగపువారిగా అయిపోయారు. ఇప్పుడు నల్లగా అయిన ఆత్మ, శరీరము రెండూ మళ్ళీ పవిత్రంగా ఎలా అవ్వాలి? ఆత్మపవిత్రమైతే శరీరము కూడా పవిత్రమైనదే లభిస్తుంది. అదెలా అవుతుంది? గంగా స్నానము ద్వారా అవుతుందా? కాదు. **ఓ పతితపావనా!....** అని పిలుస్తారు కదా. అలా పిలిచేది ఆత్మయే. బుద్ధి **ఓ బాబా!** అని పారలౌకిక తండ్రి వైపుకు వెళ్ళిపోతుంది. బాబా అను పదము ఎంత మధురమైనదో చూడండి. భారతదేశములోనే బాబా - బాబా అని అంటూ ఉంటారు. మీరు ఇప్పుడు ఆత్మాభిమానులుగా అయి బాబావారిగా అయ్యారు. నేను మిమ్ములను స్వర్గములోకి పంపించాను. అక్కడ నూతన శరీరాన్ని ధరించారు. ఇప్పుడు ఎలా అయిపోయారు! ఈ విషయాలు సదా లోపల ఉండాలి. బాబానే స్మృతి చేస్తూ ఉండాలి. మేము ఆత్మలము పతితమైపోయామని, ఇప్పుడు మీరు వచ్చి పావనంగా చేయమని స్మృతి కూడా చేస్తారు కదా. డ్రామాలో ఈ పాత్ర ఉన్నందునే పిలుస్తారు. పాత ప్రపంచాన్ని నూతనంగా మార్చేందుకు సంగమయుగములోనే డ్రామా ప్లాను అనుసారంగా వస్తారు.




మా తండ్రి అత్యంత ప్రియమైనవారని, పిల్లలైన మీకు నిశ్చయముంది. మధురము, అతి మధురము, మధురాతి మధురము అని కూడా అంటారు. ఇప్పుడు మధురమైనవారు ఎవరు? లౌకిక సంబంధాలలో మొదట జన్మనిచ్చు తండ్రి, తర్వాత టీచరు, వారు కూడా మంచివారుగానే ఉంటారు. వారి ద్వారా చదువుకొని పదవి పొందుతారు. జ్ఞానము ఆదాయానికి ఆధారమని అంటారు. జ్ఞానము అంటే నాలెడ్జ్. యోగము అంటే స్మృతి.

కావున ఏ బేహద్ తండ్రి మిమ్ములను స్వర్గాధిపతులుగా చేశారో, వారినే ఇప్పుడు మీరు మర్చిపోయారు. శివబాబా ఎలా వచ్చారో ఎవ్వరికీ తెలియదు. చిత్రాలలో కూడా స్పష్టంగా చూపించారు. బ్రహ్మా ద్వారా స్థాపన శివబాబా చేయిస్తారు. కృష్ణుడు రాజయోగాన్ని ఎలా నేర్పించగలరు? సత్యయుగము కొరకే రాజయోగాన్ని నేర్పిస్తారు. కావున తప్పకుండా సంగమ యుగములోనే తండ్రి నేర్పించి ఉంటారు. సత్యయుగాన్ని స్థాపన చేయువారు బాబా. శివబాబా ఇతని ద్వారా చేయిస్తారు. వారు చేసి చేయించేవారు కదా. వారు త్రిమూర్తి బ్రహ్మా అని అనేస్తారు. అత్యంత ఉన్నతులు శివుడు కదా. ఇతను సాకారము, వారు నిరాకారము. సృష్టి కూడా ఇక్కడే ఉంది. ఈ సృష్టిచక్రమే సదా తిరుగుతూ ఉంటుంది, పునరావృతమవుతూ ఉంటుంది. సూక్ష్మవతనంలో సృష్టి చక్రముండదు. ప్రపంచ చరిత్ర-భూగోళము(మనుష్యులది) రిపీట్ అవుతుంది. సూక్ష్మవతనంలో చక్రాలు మొదలైనవేవీ ఉండవు. ప్రపంచ చరిత్ర-భూగోళాలు రిపీట్ అవుతాయని మహిమ కూడా ఉంది. అది ఇక్కడి విషయము. సత్య యుగము, త్రేతా యుగము.... మధ్యలో తప్పకుండా సంగమ యుగము ఉండాలి లేకుంటే కలియుగాన్ని సత్యయుగంగా ఎవరు చేస్తారు? నరకవాసులను స్వర్గవాసులుగా చేసేందుకు తండ్రి సంగమ యుగములో వస్తారు. ఇది సర్వ శ్రేష్ఠమైన ఈశ్వరీయ ప్రభుత్వము. జతలో ధర్మరాజు కూడా ఉన్నారు. నిర్గుణుడైన నాలో ఏ గుణమూ లేదని ఆత్మ అంటుంది. ఏ దేవతా మందిరానికి వెళ్లినా, వారి ముందు కెళ్లి ఇలాగే అంటారు. ఈ మాటలు తండ్రికి చెప్పాలి కాని వారిని వదిలి సోదరులతో (దేవతలతో) చెప్తారు. ఈ దేవతలు సోదరులు కదా. సోదరుని నుండి ఏమీ లభించదు. సోదరుల పూజలు చేస్తూ చేస్తూ క్రిందకు దిగజారుతూ వచ్చారు. తండ్రి వచ్చి ఉన్నారని, వారి ద్వారా మాకు వారసత్వము లభిస్తుందని పిల్లలైన మీకు తెలుసు. తండ్రిని గురించే తెలియదు, సర్వవ్యాపి అని అనేస్తారు. కొంతమంది అఖండ జ్యోతి తత్వమని అంటారు. కొందరు వారు నామ-రూపాలకు అతీతమని అంటారు. అఖండ జ్యోతి స్వరూపమైతే నామ-రూపాలకు అతీతమని ఎలా అంటారు? తండ్రిని గురించి తెలియని కారణంగా పతితమైపోయారు.తమోప్రధానంగా కూడా అవ్వనే అవ్వాలి. తండ్రి వచ్చినప్పుడు మళ్లీ అందరినీ సతోప్రధానంగా చేస్తారు. ఆత్మలన్నీ నిరాకార ప్రపంచంలో తండ్రి జతలో ఉంటాయి. తర్వాత ఇక్కడ సతో, రజో, తమోలోకి వచ్చి పాత్రను అభినయిస్తాయి. ఆత్మయే తండ్రిని స్మృతి చేస్తుంది. తండ్రి వచ్చి బ్రహ్మా తనువును ఆధారంగా తీసుకుంటానని కూడా చెప్తారు. ఇది భాగ్యశాలి రథము. ఆత్మ లేకుండా రథము ఉండదు. ఇది జ్ఞాన వర్షమని పిల్లలైన మీకు ఇప్పుడే అర్థము చేయించారు. ఇది జ్ఞానము,దీని ద్వారా ఏంజరుగుతుంది? పతిత ప్రపంచము పావన ప్రపంచంగా అవుతుంది. గంగా యమునలు సత్యయుగంలో కూడా ఉంటాయి. కృష్ణుడు యమునా నదీ తీరములో ఆటపాటలు సాగించేవాడని

అంటారు. అలాంటి విషయమేదీ లేదు. అతను సత్యయుగ రాకుమారుడు. వారిని చాలా బాగా పెంచుతారు. ఎందుకంటే పుష్పము కదా. పుష్పాలు ఎంత అందంగా మంచిగా ఉంటాయి! పుష్పాల ద్వారా అందరూ పరిమళాన్ని తీసుకుంటారు. ముళ్ల నుండి ఎవ్వరూ సుగంధాన్ని తీసుకోరు. ఇప్పుడిది ముళ్ల ప్రపంచము. ముళ్ల అడవిని తండ్రి వచ్చి పుష్పాల ఉద్యానవనంగా చేస్తారు. అందుకే వారిని బబుల్‌నాథ్ అని కూడా అంటారు. ముళ్లను పుష్పాలుగా చేస్తారు అందుకే ముళ్లను పుష్పాలుగా మార్చే బాబా అని మహిమ చేస్తారు. ఇప్పుడు పిల్లలైన మీకు తండ్రి పై ఎంత ప్రీతి ఉండాలి! ఆ లౌకిక తండ్రి అయితే మనలను మురికి గుంటలో పడేస్తాడు. ఈ తండ్రి మనలను మురికి గుంట నుండి రక్షించి 21 జన్మలకు పావనంగా చేస్తారు. లౌకిక తండ్రులు మిమ్ములను పతితులుగా తయారు చేస్తారు అందుకే లౌకిక తండ్రి ఉన్నా ఆత్మ పారలౌకిక తండ్రిని స్మృతి చేస్తుంది.



అర్ధకల్పము తండ్రిని స్మృతి చేశామని ఇప్పుడు మీకు తెలుసు. తండ్రి తప్పకుండా వస్తారు శివజయంతిని కూడా ఆచరిస్తారు కదా. మనము అనంతమైన తండ్రి వారిగా అయ్యామని మీకు తెలుసు. ఇప్పుడు మనకు వారితో కూడా సంబంధముండుటే కాక లౌకిక తండ్రితో కూడా ఉంది. పారలౌకిక తండ్రిని స్మృతి చేస్తే మీరు పావనమౌతారు. అతను లౌకిక తండ్రి అని, వీరు పారలౌకిక తండ్రి అని ఆత్మకు తెలుసు. భక్తిమార్గములో కూడా ఇది ఆత్మకు తెలుసు. అందుకే ఓ భగవంతుడా, ఓ గాడ్ ఫాదర్! అని పిలుస్తుంది. అవినాశి తండ్రిని గుర్తు చేసుకుంటుంది. ఆ తండ్రి వచ్చి స్వర్గాన్ని స్థాపిస్తారు. ఇది ఎవ్వరికీ తెలియదు. శాస్త్రాలలో యుగాల ఆయువును కూడా చాలా ఎక్కువగా చూపించారు. బాబా పతితులను పావనంగా చేసేందుకు వస్తారని ఎవరి బుద్ధిలోకి రాదు. కనుక వారు తప్పకుండా సంగమ యుగములోనే వస్తారు. కల్పము ఆయువును లక్షల సంవత్సరాలని వ్రాసి మనుష్యులను ఘోరాంధకారములో పడేశారు.తండ్రిని పొందేందుకుఎదురుదెబ్బలు తింటూ మోసపోతూ ఉంటారు. చాలా భక్తి చేసిన వారికి భగవంతుడు లభిస్తారని

అంటారు. అందరికంటే ఎక్కువ భక్తి చేసినవారిని తప్పకుండా ముందే కలవాలి కదా. తండ్రి లెక్కను కూడా తెలిపించారు. అందరికంటే ముందు భక్తి మీరే చేస్తారు. కావున మీకే మొట్టమొదట భగవంతుని ద్వారా జ్ఞానము లభించాలి. మీరే నూతన ప్రపంచములో రాజ్యము చేస్తారు. అనంతమైన తండ్రి పిల్లలైన మీకు జ్ఞానమిస్తున్నారు. ఇందులో కష్టమనే మాటే లేదు. తండ్రి చెప్తున్నారు - మీరు అర్ధకల్పము స్మృతి చేశారు. సుఖములో ఎవ్వరూ స్మృతి చేయరు. అంత్యములో ఎప్పుడైతే దు:ఖితులుగా అవుతారో అప్పుడు నేను వచ్చి సుఖీలుగా తయారు చేస్తాను. ఇప్పుడు మీరు చాలా గొప్పవారిగా అవుతారు. ముఖ్యమంత్రి, ప్రధానమంత్రుల భవనాలు ఎంత బాగుంటాయో చూడండి. అక్కడ ఆవులు, ఫర్నిచర్అన్నీ ఎంతో ఫస్ట్‌క్లాస్‌గా ఉంటాయి. మీరు ఎంత గొప్పవారిగా(దేవతలుగా) అవుతారు! దైవీ గుణాలు కలిగిన దేవతలుగా, స్వర్గాధిపతులుగా అవుతారు. అక్కడ మీ కొరకు మహళ్ళు  కూడా వజ్రవైడూర్యలతో తయారు చేయబడి ఉంటాయి. అక్కడ మీ ఫర్నిచర్ స్వర్ణ జడితమై ఫస్ట్‌క్లాసుగా ఉంటుంది. ఇక్కడి ఊయలలు మొదలైనవన్నీ భికారివిగా ఉన్నాయి. అక్కడ ప్రతి వస్తువు ఫస్ట్‌క్లాస్‌గా వజ్రవైడూర్యాలతో పొదగబడి ఉంటుంది. ఇది రుద్ర జ్ఞాన యజ్ఞము. శివుని రుద్రుడని కూడా అంటారు. భక్తి పూర్తి అయినప్పుడు భగవంతుడు వచ్చి రుద్ర యజ్ఞాన్ని రచిస్తారు. సత్యయుగంలో భక్తి లేక యజ్ఞమనే మాటే ఉండదు. ఈ సమయంలోనే తండ్రి ఈ అవినాశి రుద్ర జ్ఞాన యజ్ఞాన్ని రచిస్తారు, దాని మహిమ తర్వాత నడుస్తుంది. భక్తి సదా నడవదు. భక్తి మరియుజ్ఞానము. భక్తి రాత్రి, జ్ఞానము పగలు. తండ్రి వచ్చి పగలుగా చేస్తారు కనుక పిల్లలకు తండ్రి పై ఎంత ప్రీతి ఉండాలి. బాబా మనలను విశ్వాధిపతులుగా చేస్తారు. వారు అత్యంత ప్రియమైన బాబా. వారి కంటే ప్రియమైన వస్తువు ఇంకేదీ ఉండదు. “బాబా, వచ్చి మా దు:ఖాలను హరించు” అని అర్ధకల్పము నుండి స్మృతి చేస్తూ వచ్చారు. ఇప్పుడు తండ్రి వచ్చారు. మీరు మీ గృహస్థ వ్యవహారములో ఉండనే ఉండాలి. ఇక్కడ బాబా దగ్గరే ఎంత కాలము కూర్చుంటారు. తండ్రితో ఉండాలంటే పరంధామంలో మాత్రమే ఉండగలరు.  ఇక్కడ ఇంత మంది పిల్లలు ఉండలేరు. టీచరు ప్రశ్నలు ఎలా అడుగుతారు? మైకుతో ఎలా సమాధానమివ్వగలరు. అందుకే కొద్ది కొద్ది మంది విద్యార్థులనే చదివిస్తారు. అనేక కళాశాలలుంటాయి. అందరికీ పరీక్షలు కూడా ఉంటాయి. లిస్టు తీస్తారు. ఇక్కడైతే ఒక్క తండ్రి మాత్రమే చదివిస్తారు. దు:ఖములో అందరూ ఆ పారలౌకిక తండ్రిని స్మరిస్తారని అర్థం చేయించాలి. ఇప్పుడు ఆ తండ్రి వచ్చి  ఉన్నారు. మహాభారీ మహాభారత యుద్ధము కూడా ఎదురుగా నిలిచి ఉంది. మహాభారత యుద్ధములో కృష్ణుడు వచ్చాడని వారు అనుకుంటారు. ఇది వీలు లేదు. పాపం వారు తికమక పడి ఉన్నారు కదా. అయినా కృష్ణ కృష్ణ అని స్మృతి చేస్తూనే ఉంటారు. ఇప్పుడు శివునితో పాటు శ్రీ కృష్ణుడు కూడా అత్యంత

ప్రియమైనవాడే. కాని వారు నిరాకారులు, ఇతను సాకారుడు. నిరాకార తండ్రిసర్వాత్మలకు తండ్రి. ఇద్దరూ అత్యంత ప్రియమైనవారే. కృష్ణుడు కూడా విశ్వాధిపతియే కదా. ఇప్పుడు మీరు ఎక్కువ ప్రియమైనవారు ఎవరో నిర్ణయించగలరు. శివబాబాయే అలాంటి యోగ్యులుగా తయారు చేస్తారు కదా. కృష్ణుడు ఏం చేస్తాడు? కృష్ణుని అలా తయారు చేసేవారు తండ్రియే, కనుక ఆ తండ్రికే ఎక్కువ మహిమ జరగాలి. శంకరుని నాట్యాన్ని చూపిస్తారు. వాస్తవానికి నాట్య ప్రస్తావనే లేదు. మీరందరు పార్వతులని తండ్రి అర్థము చేయించారు. ఈ అమరనాథుడైన శివుడు మీకు అమరకథను వినిపిస్తున్నారు. అది నిర్వికారి ప్రపంచము. అక్కడ వికారమనే మాటే ఉండదు. తండ్రి వికారీ ప్రపంచాన్ని రచించరు. వికారము వల్లనే దు:ఖము కలిగింది. మనుష్యులు హఠయోగముమొదలైనవి చాలా నేర్చుకుంటారు. గుహలలో వెళ్ళి కూర్చుంటారు. అగ్నిలో కూడా నడుస్తారు. రిద్ధి - సిద్ధి(క్షుద్ర విద్యలు) కూడా చాలా ఉంది. ఇంద్రజాలంతో చాలా వస్తువులను తీసి చూపిస్తారు. భగవంతుని కూడా ఇంద్రజాలికుడని, రత్నాగరుడని, సౌదాగరుడు (వ్యాపారస్థుడు) అని అంటారు. అంటే తప్పకుండా చైతన్యమైనవారు కదా. నేను వస్తాను అని కూడా చెప్తారు, తాను ఇంద్రజాలికుడు కదా. మనుష్యులను దేవతలుగా, భికారుల నుండి రాకుమారులుగా చేస్తారు. ఇటువంటి ఇంద్రజాలమును ఎప్పుడైనా చూశారా!

మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:

1. పుష్పాల ఉద్యానవనంలోకి వెళ్ళాలి కనుక సుగంధభరిత పుష్పాలుగా అవ్వాలి. ఎవ్వరికీ దు:ఖమునివ్వరాదు. ఒక్క పారలౌకిక తండ్రితోనే సర్వ సంబంధాలను జోడించాలి.
2. శివబాబా ప్రియాతి ప్రియమైనవారు కనుక వారొక్కరినే ప్రేమించాలి. సుఖధాత అయిన తండ్రిని స్మృతి చేయాలి.

వరదానము :- " ఈ లోకం యొక్క లగావ్ (ఆకర్షణ) నుండి ముక్తమై అవ్యక్త వతనంలో విహరించే ఎగిరేపక్షి భవ "

బుద్ధి రూపి విమానం ద్వారా అవ్యక్త వతనం లేక మూలవతనంలోవిహరించేందుకు ఎగిరేపక్షిగా అవ్వండి. బుద్ధి ద్వారా ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎక్కడకు కావాలంటే అక్కడకు చేరుకోండి. అయితే మీరు ఎప్పుడైతే ఈ లోకపు ఆకర్షణ నుండి అతీతంగా ఉంటారో అప్పుడే జరుగుతుంది. ఇది సారములేని ప్రపంచము. ఎప్పుడైతే ఈ సార విహీనమైన ప్రపంచంతో ఏ పనీ లేదో, ఏ ప్రాప్తీ లేదో అప్పుడు బుద్ధి ద్వారా వెళ్లడంకూడా

సమాప్తం చేయండి. ఇది రౌరవ నరకము. ఇందులోకి వెళ్లే సంకల్పము, స్వప్నము కూడా రాకూడదు.

స్లోగన్ :- " మీ ముఖము మరియు నడవడిక ద్వారా సత్యత యొక్క సభ్యతను అనుభవం చేయించుటే శ్రేష్ఠత. "

-: ఓంశాంతి :-

**18**

బ్రహ్మా బాబా ఎల్లప్పుడూ తన నిర్మానచిత్తం అనుభవంలోకి తెస్తూ ఎంతో నమ్ర చిత్తుడిగా అయి, సత్యమైన సేవాధారిగా అయ్యారు. దానిని తన సహజ స్వభావంగా చేసుకున్నారు. వారి ప్రతి కర్తవ్యం లో విశ్వ కల్యాణ భావన స్పష్ట రూపం లో కనపడేది. తన సుఖాల సాధనాల ద్వారా, తన గుణాల మరియు తనకు ప్రాప్తించిన సర్వ శక్తులను ఇతర ఆత్మల ఉన్నతి కోసం దానం చేసి మహాదాని గా అయ్యారు. ప్రతి ఒక్కరి అవగుణాలను గుణాలలోకి పరివర్తన చేసారు, నష్టాలను లాభాల లోకి పరివర్తన చేసారు, నిందలను స్తుతి లోకి పరివర్తన చేసారు. అలా దృష్టి మరియు స్మృతి ధారణ చేసి సత్యమైన సేవాధారిగా అవ్వండి.